www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 8 మార్చి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఎన్నికల నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న బాపిరెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు : రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని విధిగా పాటించి ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఎన్నికల శిక్షణ ఇన్‌ఛార్జి టి .బాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, మరియు పోస్టల్ బ్యాలెట్స్ , ఎన్నికల వ్యయం, తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బాపిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల్లో చేసే ఖర్చులను ఎన్నిక ల సంఘానికి తెలియజేసే యాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోస్టల్ బ్యాలెట్ ల వినియోగం గురించి తెలిపారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ చిరంజీవి, తిరుపతయ్య ఉన్నారు.

వైసిపి ఎన్నికల జిమ్మిక్కులు..!

రూ.500 కోట్ల విలువైన పార్కు నిర్లక్ష్యం - ఇప్పుడు హడావుడిగా ప్రారంభానికి సన్నాహాలు

ప్రజా ఆస్తులు, ధనాన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థానికి వాడుకుంటారు. ఎన్నికల కోసం టిడిపి హడావుడి చేస్తే, ఎన్నికలు ముగిశాక అధికారంలోకి వచ్చిన వైసిపి మూలనపడేశారు. ఇప్పుడు ఎన్నికలు వస్తుండడంతో అధికార వైసిపి నేతలు జిమ్మిక్కులు మొదలు పెట్టారు. నగర నడిబొడ్డున అన్నమయ్య సర్కిల్ వద్ద సుమారు రూ.500 కోట్ల విలువైన పార్కుని నిర్లక్ష్యం చేసి, కోట్ల రూపాయలు వృథా చేశారు. ఇప్పుడు హడావుడి చేస్తుండడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రజా పన్నులతో నిర్మాణాలు జరుగుతోన్న పార్కులను ఇలా నిర్వీర్యం చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

అన్నమయ్య సర్కిల్ వద్ద నాలుగేళ్లగా నిర్లక్ష్యానికి గురైన పార్కు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు నగరంలో ఇటీవల కాలంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఒక్కసారిగా భూముల విలువలు భారీగా పెరిగాయి. గత ఎన్నికల్లో మంత్రిగా పనిచేసిన అప్పటి మంత్రి పి.నారాయణ రాష్ట్రంలోని నిధులు తీసుకొచ్చి నెల్లూరులో ఖర్చుపెట్టారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించాలని ఖర్చుచేశారనే విమర్శలు వున్నాయి. ఆ నేపథ్యంలో నగరంలో సుమారు 120 పార్కులు, ఏసి బస్‌స్టాఫ్‌లు అభివృద్ధి చేశారు. ఎన్నికల కోసం హడావుడిగా చేసిన పనులు నోటిఫికేషన్ రావడంతో ప్రారంభం కాకుండానే మూలనపడ్డాయి. ఇందుకోసం కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని ఖర్చు చేశారు. గాంధీబొమ్మ, మద్రాసు స్టాండ్, కూరగాయల మార్కెట్, రాజరాజేశ్వర దేవాయం. తదితర ప్రాంతాల్లో ఏసి బస్టాఫ్‌లు పూర్తి చేశారు. ప్రారంభం కాలేదు. నగరంలోని నడిబొడ్డున అన్నమయ్య సర్కిల్ వద్ద సుమారు రూ.500 కోట్లు విలువైన మున్సిపల్ స్థలంలో పెద్ద పార్కును నిర్మించారు. అది కూడా ఎన్నికల జిమ్మికుల కోసమే ఆరోజు టిడిపి ప్రభుత్వం చేసిందనే విమర్శలున్నాయి. చివరి క్షణంలో ఎన్నికల నోటిపి కేషన్ రావడం, టిడిపి ఓడిపోవడం, నారాయణ ఇంటికి పోవడం జరిగి పోయింది.

నాలుగేళ్ల నుంచి నిర్లక్ష్యమే..!

నగర ప్రజల కుటుంబం, పిల్లలతో ఉదయం, సాయంత్రం కాలంలో వ్యా యామం, ఆహ్లాదంగా ఉండడానికి నిర్మించిన పార్కులను అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. పార్కుల్లో పిల్లల ఆట వస్తువులు, జిమ్ సామగ్రి, వాకింగ్ ట్రాక్, అనేక సదుపాయాలు చేశారు. ఇందుకోసం లక్షల రూపాయలు ఖర్చుచేశారు. ఎక్కడ పార్కు ప్రారంభమైతే టిడిపి ప్రభుత్వానికి పేరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పక్కన పడేశారు. లక్షల రూపాయల విలువైన వస్తువులు తుప్పుపట్టాయి. ప్రస్తుతం ఎన్నికలు వస్తుండడంతో వైసిపి నేతలు ఒక్కచోట కూడి ఆఘమేఘాలపై పార్కులను ప్రారంభించడానికి సిద్ధం చేస్తున్నారు. లైటింగ్ వేయించడంతోపాటు, పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. మొక్కలు నాటడంతోపాటు, పచ్చదనం వచ్చేలా చేస్తున్నారు. అక్కడ మాజీ సిఎం ఎన్‌టి రామారావు, బసవతారకం విగ్రహాలు ఉండడంతో కూడా వైసిపి నేతలకు రుచించడం లేదని తెలుస్తోంది. తమ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందనేలా అతి త్వరలోనే దీనిని వైసిపి ప్రజా ప్రతినిధులు ప్రారంభించనున్నారు. ప్రజలకు అవసరమైన ఇలాంటి ఉన్నప్పుడు రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకోవడం పట్ల నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

. ప్రారంభానికి సిద్ధమవుతున్న పార్కు

పార్కును శుభ్రపరిచి నేడో, రేపో ప్రారంభంకానున్న రూ. కోట్ల విలువైన పార్కు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడులోని శ్రీ సాయి పాఠశాలలో గురువారం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల వైజ్ఞానిక ప్రాజెక్టులను ప్రదర్శించి వారి ప్రతిభ కనబరిచారు. శ్రీసాయి పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానంతో పాటు వ్యవ సాయం, ప్రకృతికి దగ్గరగా ఎలా జీవించాలి, ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు పై అవగాహన కల్పించుట ప్రకృతి ఒడిలో నేర్చుకోవాల్సిన అంశాల గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ప్రారంభం

పొదలకూరు :ముస్లిముల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరులో నూతనంగా నిర్మించిన ముస్లిం శ్మశాన వాటిక ప్రహరీ గోడను గురువారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రూ. 26 లక్షలతో నిర్మించిన ముస్లిముల శ్మశాన వాటిక ప్రహరీ ప్రారంభించినట్లు తెలిపారు. మతతత్వ పార్టీలతో కలిసి ముస్లిం మైనార్టీల మనోభావాలను దెబ్బతీ యనని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపారని వివరించారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి నెల్లూరు జిల్లాలో ముస్లిం మైనార్టీలకు ఒక శాసనసభ సీటును కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ఆయన పొదలకూరు పంచాయతీ బస్టాండ్ లో రూ. 4 లక్షలతో ఏర్పాటు చేసిన శ్రీ పొట్టి శ్రీ రాములు విగ్రహాన్ని ఆవిష్కరించారు. పొదలకూరు జెడ్‌పిటిసి తెనాలి నిర్మల, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ,ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

'వైఎస్ఆర్ చేయూత' నిధులు జమ

చెక్కును ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రతి ఏటా రూ.18,750 చొప్పున వరుసగా నాలుగేళ్ల లో మొత్తం రూ. 75 వేలు అక్కచెల్లెమ్మల ఖాతాలకు జమ చేసి వైఎస్ఆర్ చేయూత హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఏకైక సిఎం జగన్మోహన్ రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం " వైఎస్ఆర్ చేయూత " కార్యక్రమం ద్వారా వరుసగా నాలుగో ఏడాది 45 -60 ఏళ్ల మధ్యనున్న మహిళలకు ఆర్థిక సహాయాన్ని అనకాపల్లి నుంచి సిఎం బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమచేశారు. ఈ కార్యక్రమంలో తిక్కన ప్రాంగణం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ హరి నారాయణన్ పాల్గొన్నారు. అనంతరం ఆనం అరుణమ్మ మీడియాతో మాట్లాడారు. 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల పేద ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ అక్క చెలెమ్మలకు వైయస్సార్ చేయూత పథకం ద్వారా నాలుగేళ్ల లో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సాయం అందించి సిఎం మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. జిల్లాలో 1,26,710 మంది మహిళలకు రూ. 237.58 కోట్ల వైఎస్ఆర్ చేయూత 4వ విడత నిధులను మహిళల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి చక్రవర్తి మాట్లాడారు. తొలుత వైయస్సార్ చేయూత నగదు మెగా చెక్కును ఆవిష్కరించారు. డిఆర్‌డిఎ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు సాంబ శివా రెడ్డి, రవీంద్ర, మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, డి ఆర్ డి ఏ, మెప్మా సిబ్బంది ఉన్నారు.

ఓటరు దరఖాస్తులకు పరిష్కారం : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు

ఓటర్ల జాబితాకు సంబంధించి వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు తీసుకుంటున్న చర్యల వల్ల పెండింగ్ దరఖాస్తుల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతుందని కలెక్టర్ ఎం హరినారాయణన్ తెలిపారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన ఓటరు జాబితాలోని అభ్యంతరాలను ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 19,20, 682 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారన్నారు. జిల్లాలో ఎనిమిది నియోజ కవర్గాల పరిధిలోని 2317 పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో బి ఎల్ వోలు, సూపర్వైజర్లను ప్రభుత్వం నియమించిందన్నారు. 211 ఫామ్ 6లు, 596 ఫామ్-7లు, 172 ఫామ్ 8 దరఖాస్తులు ప్రస్తుతానికి పరిశీలనలో ఉన్నాయని, వీటిని సకాలంలో పరి ష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. డిఆర్‌ఒ లవన్న, వైసిపి నుంచి సి నారాయణ, టిడిపి నాయకులు రసూల్, బిజెపి నాయకులు శ్రీనివాస్, బిఎస్‌పి నాయకులు శ్రీరామ్ ఉన్నారు.

రైతులకు సూచనలు చేస్తున్న అధికారులు

మామిడి రైతులకు అవగాహన

ఉలవపాడు : ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మండలంలోని భీమవరం, కె రాజుపాలెం, ఆత్మకూరు గ్రామాల్లోని మామిడి తోటలను గురువారం ఉద్యాన శాఖ అధికారి సుబ్బారెడ్డి, మామిడి శాస్త్రవేత్త రైల్వే కోడూరు సందీప్ నాయక్ , మామిడి తోటలను సందర్శించి రైతులకు సూచనలు చేసినట్లు మండల ఉద్యానవన శాఖ అధికారిని బి. జ్యోతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పూతలు ఆలస్యంగా రావడం వల్ల మామిడి తోటలలో "నల్ల తామర పురుగులు" ఎక్కువ నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. దీని నిర్వహణకు పొంగ మియా సాప్ 2 కేజీలు ఎకరాకు 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. రైతుల అడిగిన పలు సమస్యలకు ఆ ప్రాంతంలో లింగకర్షికబుట్టలు ఫ్రూట్స్ కవర్స్ దొరకట్లేదు అని ఆయన దష్టికి తీసుకెళ్లగా లింగకర్షకపట్టలను 9848 477 199 నెంబర్ కు సంప్రదించి బట్టలు కొనుగోలు చేసుకోవచ్చు అన్నారు ఫ్రూట్స్ కవర్స్ కావాల్సినవాళ్లు చిత్తూరు జిల్లాలో అప్పారావు 9494491036, గోపాల్ రెడ్డి 9440 49 3232 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. గ్రామ ఉద్యాన సహాయకులు మామిడి రైతులు ఉన్నారు.

మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

గుడ్లూరులో ఆత్మీయ సదస్సు

ప్రజాశక్తి-గుడ్లూరు :ఎంఎల్‌ఎ మానుగుంట మహేందర్ రెడ్డి ఆశీస్సులతో గుడ్లూరులో ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సుకు వచ్చానని, గుడ్లూరు మండల ప్రజలు తనను ఆదరించాలని కనిగిరి ఎంఎల్‌ఎ బుర్ర మధుసూదన్ యాదవ్ కోరారు. స్థానిక జివిఆర్ కళ్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన వైసిపి కార్యకర్తల ఆత్మీయ సదస్సులో బుర్రా పసంగించారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కందుకూరు నియోజకవర్గాన్ని బిసిలకు కేటాయించడంతో వారి ఆశీస్సులతో ఇక్కడికి వచ్చానని తెలిపారు. సభకు కందుల కిరణ్ వైసిపి నాయకులు బిల్లా రమణయ్య అధ్యక్షత వహించారు. బుర్ర మధుసూదన యాదవ్ గుడ్లూరు చేరుకోగానే స్థానిక విద్యుత్ కార్యాలయం దగ్గర నుంచి ర్యాలీ జరిగింది. పలువురు మహిళలు పూలతో ఘన స్వాగతం పలికారు. జెడ్‌పిటిసి కొరిసపాటి బాపిరెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, గ్రామ సర్పంచ్ శంకర్, ఎస్‌సి సెల్ వైసిపి నాయకులు మెతుషా, గాజుల కిషోర్ ,కాంట్ర గడ్డ వెంకట్రావు, కాపులూరి కృష్ణ యాదవ్ గొర్ల రమేష్ ఉన్నారు.

బాలకోటయ్యకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని పాజర్లలో టిడిపి నాయకుడు ఉమ్మడిపోలు బాలకోటయ్య ఇటీవల మర ణించారు. గురువారం ఆయన స్వగృహంలో జరిగిన దశదినకర్మకు హాజరై బాల కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, పొట్టేల మురళి, చిత్తారి మల్లికార్జున, గద్దగుంట శ్రీనివాసులు, జాజుల కొండయ్య, రావుల రవి ఉన్నారు.



ప్రజానాయకుడు 'కోదండరామిరెడ్డి'

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు : స్వాతంత్ర సమర యోధుడు, సర్వేపల్లి తొలి శాసనసభ్యులు, 'వంగల్లు కోదం డరామిరెడ్డి' చరిత్ర విస్మరించరానిదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. గురువారం నగరంలోని డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ ఫంక్షన్‌హాల్‌లో రేవూరు అనంతపద్మనాభరావు రచించిన "విస్మత ప్రజా నాయకుడు - 'వంగల్లు కోదండరామిరెడ్డి" జీవిత విశేషాలతో కూడిన పుస్తకా విష్కరణ నిర్వహించారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి యువతరానికి, రాజకీయ నాయకులకు మార్గదర్శకులు కోదండరామిరెడ్డి జీవిత విశేషాలతో రూపొందించిన ఈ పుస్తకకావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావడం సంతోష కరమన్నారు. ముందుగా వంగల్లు కోదం రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పుస్తక రచయిత రేవూరు అనంతపద్మనాభరావుకి, చొరవ తీసుకుని పుస్తకాన్ని రూపొందించిన వంగల్లు కోదండరామిరెడ్డి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. వి.కె.ఆర్ కుటుంబ సభ్యుల కోరిక మేరకు నగరంలో వంగల్లు కోదండ రామిరెడ్డి విగ్రహ ఏర్పాటు, కనుపురు కాలువ సాధనకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆ కాలువకు ఆ మహోన్నతమైన వ్యక్తి నామకరణం చేసే దిశగా చొరవ తీసుకునే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. తోటపల్లి గూడూరు ప్రాంతం ప్రజల చేత పెద్దాయన అని ఆత్మీయంగా పిలుచుకొనే కోదండరామిరెడ్డి రాజకీయ దిగ్గజాలైన పార్లమెంట్ సభ్యులు మోటూరి సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, దుర్గాబాయమ్మ, అల్లాడి కష్ణస్వామి అయ్యర్, సి.సుబ్రహ్మణ్యం, ఎన్.జి. రంగా, దామోదరం సంజవయ్య వంటి వారి సరసన సేవలు అందించారన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యు లు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పూర్వ శాసనసభ్యులు సి.వి. శేషారెడ్డి, వంగల్లు కోదండ రామిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కొరవడిన ప్రజాస్వామ్య స్ఫూర్తి

ప్రస్తుత రాజకీయాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడిందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు విచారం వ్యక్తం చేశారు. గురువారం నగరంలో నిర్వహించిన వంగల్లు కోదండరామిరెడ్డి జీవిత విశేషాలు పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో కొంత మంది రాజకీయ నాయకులు తమ స్థాయిని విస్మరించి విమర్శలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు వారు చేస్తున్న హామీలు, ప్రణాళికల విష యంలో నిబద్ధత, ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు ఏవరైనా తాము హామీలు చేసే సమయంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి ఏమిటి, తాము చేసిన హామీలు అమలు చేయా లంటే నిధులు ఎలా వస్తాయో ఆలోచన చేయాలన్నారు.

పలుచోట్ల ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

అదాని కృష్ణపట్నం పోర్టులో..

ప్రజాశక్తి నెల్లూరు :అదాని కష్ణపట్నం పోర్టులో గురువారం అంతర్జా తీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా అదాని కష్ణపట్నం పోర్టు సిఇఒ జి జె రావు పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఐక్యరాజ్యసమితి 1975వ సంవ త్సరంలో ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిం చడం ప్రారంభించిందని పేర్కొన్నారు. తొలుత ఆదాని కష్ణపట్నం పోర్టు మహిళ ఉద్యోగులు కార్మికుల కు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలి యజేసి వారిచేత కేక్ ని కట్ చేయించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మహిళలకు వివిధ విభాగాల్లో ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పోర్టు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎంపిపి ఉప్పల స్వర్ణలత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తోటపల్లిగూడూరు ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా శక్తి (ఎపి ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. మహిళా శక్తి ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షురాలు తాటిబోయిన విజయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిపి స్వర్ణలత, వైసిపి కన్వీనర్ శంకరయ్య గౌడ్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ టి. లక్ష్మి, అడ్వకేట్ పద్మావతి పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ మహిళ లేకపోతే జననం లేదు..గమనం లేదన్నారు. డాక్టర్ లక్ష్మి మాట్లాడారు. మహిళా సాధికారత కోసం కషి చేస్తున్న మహిళా శక్తి ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షురాలు విజయమ్మను డాక్టర్ లక్ష్మీ ప్రత్యేకంగా అభినందించారు. విజయమ్మ మాట్లడారు. జెడ్‌పిటిసి శేషమ్మ, ఉప సర్పంచ్ పల్లం లత, చిగురుపాటి పవన్ పాల్గొన్నారు. భారీ సైజ్ కేక్ కట్ చేశారు.

శేషు స్కూల్లో..,

శేషు స్కూల్లో

నెల్లూరు అర్బన్ :బుజ బుజ నెల్లూరు వద్దనున్న శేషు స్కూల్లో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి విశిష్ట అతిథిగా "బాల భవన్" డైరెక్టర్ సుభద్రా దేవి హాజరయ్యారు. మహిళా ఉపాధ్యా యు లందరిని చీర,సారెతో సత్కరిం చారు. ఆమె మాట్లాడుతూ ప్రేరణనిచ్చిన మహి ళలను ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయికి ఎద గాలని సూచించారు. కరస్పా ండెంట్ శేషు మాట్లా డుతూ సమాజం నిర్మాణంలోనే కాదు ఇంటిని చక్క దిద్దు కోవడంలో కూడా మహిళల పాత్ర అద్వితీ యమని చెప్పారు.

కందుకూరు టిఆర్‌ఆర్‌లో..

కందుకూరు :పట్టణంలోని టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముం దస్తుగా నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఒకప్పటి కాలంతో పోలిస్తే, ఇప్పుడు మహిళలు అని రంగాల్లో ముందంజలో ఉన్నారని, అభివద్ధి పథంలో దూసుకు వెళుతున్నారని తెలియజేశారు. ఇటీవల పార్లమెంట్లో ప్రసంగించిన కడప, గవర్నమెంట్ కళాశాల విద్యార్థిని సమీరాను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు, ఐ.క్యూ. ఏ.సీ కో-ఆర్డినేటర్ మరియు ఆంగ్లోపన్యాసకులు రాజగోపాల్ బాబు మాట్లాడారు. కందుకూరు ఏరియా హాస్పిటల్ లో మహిళా దినోత్సవ కార్యక్రమం అట్ట హాసంగా జరిగింది. మెడికల్ సూపర్నెంట్ డా.శకుంతల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఆటలు పోటీలలో గెలుపొందిన హాస్పిటల్ మహిళా సిబ్బందికి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి బహుమతులు అందజేశారు.

కందుకూరులో మాట్లాడుతున్న జడ్జి పూర్ణిమా దేవి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల న్యాయ సేవా ధికార సంఘం ఆధ్వర్యంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. 8న శివరాత్రి పండుగ కావడంతో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి పూర్ణిమ దేవి మాట్లాడుతూ మహిళలందరూ ఉచిత న్యాయ సహాయానికి అర్హులన్నారు. స్త్రీలకు అనుకూలంగా ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు. గహింస,వరకట్న వేధింపు చట్టాల గురించి ఆమె వివరించారు. కందుకూరు అసిస్టెంట్ గవర్నమెంట్ పీడర్ కె హరి కోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది కోటయ్య ,ఐసిడిఎస్ సూపర్వైజర్ యు ప్రభావతి, లక్ష్మీ దేవమ్మ, ఎంపిడిఒ ప్రమీలరాణి ఉన్నారు.

సిద్ధార్థలో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కందుకూరు, ఓగూరు సిద్ధార్థ ఉన్నత పాఠశాలలలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత జి.రామారావు ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రామారావు మాట్లాడారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు హరిబాబు , బాబు రావు , ఉపాధ్యాయులు రఫీ, సురేష్, కేశవ, మోజెస్, మురళి, అనిల్, శైలజ, సుకన్య, పద్మావతి, గాయత్రి, రమణి, వరలక్ష్మి, రాధా, ఈశ్వరి, కళ్యాణి, ముంతాజ్, మల్లిక, జయ లక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాలపై అప్రమత్తం

కృష్ణపట్నం పోర్టులో మాక్ డ్రిల్

ప్రజాశక్తి-నెల్లూరు :పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగాఉండాల ని ఇన్సిడెంట్స్ కమాండర్, రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల అధికా రులు సూచించారు. గురువారం ముత్తుకూరు మండలం ,కష్ణపట్నం పోర్టు పరిధిలోని భారత్ పెట్రోలి యం కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ డిజాస్టర్ మేనేజ్మెంట్, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ,జిల్లా యంత్రాంగంతో మాక్ డ్రిల్ నిర్వహిం చారు. పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సమీప పరిశ్రమల సిబ్బంది స్పందించి ప్రమాదాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని సూచిం చారు.భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రాంగణంలో ఆయిల్ ట్యాంకర్లు అగ్ని ప్రమాదాలు జరిగి నప్పుడు ఎలా స్పందించాలనే అంశంపై సిబ్బందితో మాక్ నిర్వహించారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వి. శ్రీనివాస్ రెడ్డి, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం వీరశేఖర్, చీఫ్ ఇన్సిడెంట్ కంట్రోలర్ ఎస్ విజయ్ కుమార్, అదాని సంస్థ హెచ్పీసీఎల్, జెన్కో ప్రతినిధులు ఉన్నారు.

'ప్రకాశం' విద్యార్థుల విజ్ఞాన యాత్ర

ప్రజాశక్తి-కందుకూరు :స్వచ్ఛమైన , పునరుత్పాదక పవన శక్తి నుంచి ఇంధనాన్ని కాల్చకుండా కాలుష్య రహితంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తారని ఎన్ సి.ఇ.డి.సి ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్, ఆపరేషన్స్ ఇంజనీర్స్ ఆర్.సాల రాజన్, ఎన్ దినేష్ ప్రకాశం విద్యార్థులకు వెల్లడించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల డిప్లమో విద్యార్థులు గురువారం నెల్లూరు సమీపంలోని నరసింహ కొండ విండ్ మిల్స్‌ను సందర్శించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. ప్రకాశం విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రతి ఏట విజ్ఞాన యాత్రలు ఏర్పాటు చేయడం తమ కళాశాల ఆనాయితీ అని డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ వెల్లడించారు. పారిశ్రామిక విజ్ఞాన కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.ఇ.డి.సి ఇచ్చిన అను మతి మేరకు విద్యార్థులు విండ్ మిల్స్‌ను సందర్శించారు. మేఘావత సమయంలో రేయింబగలు విండ్ మిల్ లో విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని వివరించారు. విద్యుత్ కేంద్రం లో 1.25 మెగా వాట్స్ సామర్థ్యంతో నిర్మితమై ఉన్న రెండు పవన పవర్ ప్లాంట్స్ పని తీరును ప్రత్యక్షంగా వీక్షించారు. ప్లాంట్ సిబ్బంది సహకారంతో విద్యార్థులు వివిధ పరికరాల పనితీరును ప్రయోగాత్మకంగా తెలుసుకున్నారని కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. గురు శేషు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు నెల్లూరులోని జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి, కామాక్షి అమ్మవారి మరియు వేదగిరి లక్ష్మీ నరసింహ వారి దేవాలయాలను సందర్శించారు.విజ్ఞాన యాత్రలో విద్యార్థులతో పాటు కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఆరిఫ్, గురు శేషు, సులోచన మరియు శైలజ పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -కందుకూరు : సిద్ధం సిద్ధం అంటున్న సిఎం జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపటానికి రాష్ట్ర ప్రజానీకం సంసిద్ధంగా ఉన్నారని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని 3వ వార్డు ఉప్పు చెరువు ప్రాంతంలో పార్టీ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు పువ్వాడి కోటయ్య, 3వ వార్డు నాయకులు వడ్డెళ్ల రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, కల్లూరి వెంకటేశ్వర్లు, పీలా శ్రీనివాసులు, సయ్యద్ జియావుద్దీన్ ఉన్నారు.


ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య సూచించారు.కందుకూరు పట్టణంలోని 17వ వార్డు తూర్పు సాలిపాలెం, తూర్పు యాదవపాలెం, గోపాల్ నగర్ ప్రాంతాల్లో గురువారం సాయంత్రం పార్టీ నాయకులు, మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను ఉన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

నీటి తరలింపు ఆలోచన విరమించుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు పట్టణ దాహార్తి తీర్చే మంచినీటి వాటర్ ప్లాంటేషన్ నుంచి నెల్లూరు పాళెం వద్ద ఉన్న ఇండస్ట్రియల్ పార్క్‌కు తాగునీటిని తరలించే ప్రతిపాదనకు వెంటనే విరమించుకోవాలని ఆత్మకూరు సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజలుల్లా కు వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో సిపిఎం నేతలు మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక ప్రజల అవసరాలకు సక్రమంగా వినియోగించ లేకున్నా సోమశిల తాగునీటి పథకం నీటిని మున్సిపల్ పరిధిలో లేని నారంపేట వద్ద ఉన్న పారిశ్రామిక కేంద్రానికి (ఎంఎస్ ఎంఇ) పార్కుకు నీటిని తరలించాలని మున్సిపల్ కౌన్సిల్ సాధన సమావేశం అజెండా నెంబర్ 73 ద్వారా కౌన్సిల్లో తీర్మానంకు పెట్టడం ప్రజా వ్యతిరేకమైందని ప్రజాస్వామికమైనదన్నారు. మున్సిపల్ చట్టం పరిధిలో దాని అంశం తీర్మానంపై పెట్టడం సిపిఎం వ్యతిరేకిస్తుందన్నారు. అజెండా నెంబర్ 73ను కౌన్సిల్లో ఆమోదించి తీర్మానం జరిగినట్లుగా తెలుస్తుందని ప్రజలు ఆమోదం లేకుండా కౌన్సిల్ ఏకపక్షంగా తీర్మానం చేయడం తగుదన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రజల ఆమోదం లేనందున కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి ప్రజాస్వామిక తీర్మానాన్ని రద్దుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలకు మంచినీరు ఇప్పటికీ అందించలేకుందన్నారు. పట్టణంలో ఇప్పటికి మంచినీటిని రోజు మార్చి రోజు పంపిణీ మిగిలిన ప్రాంతాలకు రెండు రోజులకు ఒకసారి గంట చొప్పున విడుదల చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలు ముస్తాపురం , నర్సాపురం , శాంతినగర్ , టిడ్కో గృహ సముదాయం, జగనన్న కాలనీలు పట్టణంలో కొత్తగా విస్తరిస్తున్న ప్రాంతాలలో సుమారు 500 కుటుంబాలకు మంచినీటిని సరఫరా చేయాల్సిన అవసరాలు ఉన్నాయన్నారు. ఈ స్థితిలో ఆత్మకూరు పట్టణ ప్రజలు దాహార్తిని తీర్చే సోమశిల పారిశ్రామిక కేంద్రానికి. రోజు నీటిని తరలించడం ఈ నిర్ణయాన్ని పున సమీక్షించి తీర్మానాన్ని రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని, ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్కు కృష్ణ ప్రసాద్ , కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సొంత నిధులు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని అప్పారావుపాలెం పడమర అరుంధతీయవాడకు చెందిన ధన్యాసి ఆనంద్‌కు ఇటీవల పక్షవాతం వచ్చి మంచానికి పరిమితమయ్యాడు. ఇప్పటిదాకా వారి కుటుంబం వికలాంగురాలైన కూతరుకి వచ్చే పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తూ ఉండేవారు. ఇటీవల వికలాంగురాలైన కూతరు మరణించడంతో వారి కుటుంబానికి ఆధారమైన పెన్షన్ ఆగిపోవడంతో ఆర్థికపరమైన ఇబ్బందులతో హాస్పిటల్లో చూపించు కోలేక ఇబ్బంది పడుతున్నామని అతని

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంఎల్‌ఎ

భార్య అయినా లక్ష్మమ్మ ఆత్మకూరు జెడ్‌పిటిసి సభ్యులైన ప్రసన్న లక్ష్మికి ఇటీవల గ్రామం లో జరిగిన గడప గడపకు జగనన్న ఆశయం - విక్రమన్న సంకల్పం కరపత్రాల ప్రచార కార్యక్రమంలో తెలియజేశారు. ఈ విషయాన్ని వెంటనే స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి జెడ్‌పిటిసి సభ్యులు తీసుకోని పోవడంతో స్పందించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి వారి సొంత నిధుల నుండి రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి ఎమ్మెల్యే ఆత్మకూరు క్యాంప్ కార్యాలయంలో గురువారం అందజేశారు. కార్యక్రమంలో రూరల్ వైసిపి నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, చంద్ర హజరత్ నాయుడు, పూర్ణ చంద్ర రావు పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శవంతురాలు 'కట్టిపల్లి'

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం, ఎస్.వి పాలెం చెందిన కట్టేపల్లి భవాని మహిళల అభ్యుదయం కోసం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ ను 1997 సం.లో ఏర్పాటుచేసి తద్వార భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం ప్రారంభించి నేటివరకు 6 వేల మందికి పైగా నిరాదరణ కు గురైన మహిళలకు ఆదరణ కేంద్రం లో రక్షణ కల్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వితంతువులు,అంధులు,మతి స్థిమితం లేని, వంచనకు గురైన ఎంతో మంది మహిళలను కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, చెన్నయ్ తదితర ప్రాంతాల కు చెందిన వారిని చేరదీసి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి కొంతకాలం తమ



ఆదరణ కేంద్రంలో ఉంచుకుని తర్వాత అవకాశం ఉన్న వారిని వారి బంధువులకు అప్పగించడం జరిగింది. బంధువులు లేనివారికి ఆశ్రయం నింపి వాళ్ళ కాళ్ళమీద వారు నిలబడేందుకు ఉపాధి కల్పించడం జరిగింది.2015 సం లో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఉత్కళ అనే యువతి ని దుండగుల బారినుండి కాపాడి 3 సంవత్సరాలు ఆదరణ కేంద్రంలో ఆదరించి తరువాత తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. గుంటూరు జిల్లాకు చెందిన రాజేశ్వరి అనే యువతి మతిస్థిమితం లేక రోడ్డు మీద తిరుగుతున్న యువతి ని చేరదీసి ట్రీట్ మెంట్ ఇప్పించి ఆదరణ కల్పించాలన్నారు.ఎన్నో అవార్డులు అందుకున్నారు.

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని గ్రామాల్లో రాబోయే వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజాభివృద్ధి అధికారి తాజ్ మస్తాన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోర్లను గుర్తించి మరమ్మతులు చేయాలన్నారు. అజెండాలో అంశాల గురించి మండల అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఏపీ క్రెడ సంఘం డైరెక్టర్ కాలువ నరసింహులు, ఎంఇఒ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఏపీఓ దయాసాగర్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దు

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధికారులు విధులు నిర్వహించకూడదని ఎంపీపీ చింతపరెడ్డి పద్మావతి అధికారులకు హితవు పలికారు. గురువారం ఎంపీపీ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజలకు చేరువ చేయాలని వాటి లబ్ధిని పారదర్శకంగా అందించాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం అధికారులు తమ తమ శాఖల పనితీరు వివరాలలో వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, వైస్ ఎంపీపీ నెలటూరి సారమ్మ, ఎంపీటీసీలు పి.సి. అల్లూరు రాజు, దుగ్గి రెడ్డి ఒక్కేశ్వరమ్మ తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, ఎంఇఒ మస్తాన్ వలి, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి పద్మావతి

పలుచోట్ల మహిళాదినోత్సవం

ప్రజాశక్తి-కావలి

స్థానిక ఐసిడిఎస్. ప్రాజెక్ట్ కార్యాలయంలో సిడిపిఒ సౌజన్య ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మహిళలనుద్దేశించి సిడిపిఓ సౌజన్య మాట్లాడుతూ మహిళల ఉన్నత విద్య, మహిళా సంరక్షణ, ఉన్నత స్థాయిలో ఉన్న మహిళల గురించి వివరించారు. మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు.మహిళా సాధికారత, మహిళల ఉన్నత విలువలను గురించి తెలియజేశారు.ఈ ముందస్తు మహిళా దినోత్సవంలో ఐ.సి.డి. ఎస్. సూపర్‌వైజర్లు, సెక్టార్ ఆపరేటర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకగళారావు నగర్‌లో

వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టిరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో, పాఠశాల మేనేజ్‌మెంట్ ఛైర్మన్ జి.అమరా జ్యోతి అధ్యక్షతన జరిగింది. కార్యక్ర మంలో మహిళా ఉపాధ్యాయ సిబ్బంది సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంత కుమారి, బి.శర్వాణి, షేక్.సాబిరా బేగమ్, ఏ.శ్రీలక్ష్మీ, వై.రజని, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వారిని పాఠశాల ఛైర్మన్‌ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానిం చిందన్నారు. కె.ఎస్ అమ్జద్ అలి, ఐ.శ్రీ నివాసులు, ఏ.వి.సుబ్బయ్య, కె. ఏసు రత్నం, షేక్ మహబూబ్ మస్తాన్ కె.జయప్రకాష్ పాల్గొన్నారు.

కావలి చైతన్య డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న శారద

శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో

కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.శారద హాజరయ్యారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి శారద మహిళలు చిన్న వయసు నుంచి ధైర్యంగా అన్నిట్లో పాల్గొనాలని తెలియ జేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.రవి కాంత్, ఎన్.ఎస్.స్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయితేజ, విద్యార్థులు పాల్గొన్నారు..

ప్రజాశక్తి-అనంతసాగరం

స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల సామాజిక ఆర్థిక సంస్కృతిక విజయాలను గౌరవించడం కోసం మహిళా దినోత్సవం జరుపుకుంటారన్నారు. లింగ అసమానత పునరుత్పత్తి హక్కులు మహిళలపై హింస మహిళలపై వేధింపులు, ప్రతిరోజు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించడం దీని ప్రధాన లక్ష్యం అన్నారు.కార్యక్రమంలో ప్రాజెక్టుఅధికారిణి విజయలక్ష్మి, సూపర్‌వైజర్ శారద, హెల్పర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మర్రిపాడు

స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగాప్రిన్సిపల్ లక్ష్మీదేవి మాట్లాడుతూ మహిళస్త్రీ శక్తి స్వరూపిణి అని అన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు

స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత 30 ఏళ్లుగా అక్కడే పనిచేస్తున్న ఓ మహిళ వద్దురాలికి శాలువా కప్పి పూలదండతో సత్కరించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఓపికగా మా కార్యాలయంలో శుభ్రంగా ఉంచి మాకు అన్నం పెట్టే మా అమ్మ లాంటి కోటమ్మను ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించుకున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో జావీద్ , గోపి , రమేష్ సబ్ రిజిస్ట్రార్‌కు శాలువా కప్పి సన్మానించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఐసి ఉద్యోగులు గురువారం ఆత్మకూరు పట్టణంలోని అనంతరాయినియేని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో విద్యా సామగ్రి , పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో శివ కుమార్, ప్రవీణ, రమేష్, రమాదేవి, సీనయ్య, సౌజన్య పాఠశాల ఉపాధ్యాయులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి నెల్లూరు

నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రంలో ఏపిజిఇఎ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెల్లూరు జిల్లా శాఖ నేతత్వంలో జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్ జె సుజాతాబాయి, కన్వీనర్ శ్రీమతి స్నేహల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ జి ఈ ఏ రాష్ట్ర మహిళావిభాగం చైర్ పర్సన్ బి సుగుణ పాల్గొన గా, ముఖ్య అతిథులుగా ఏ సి ఎస్ ఆర్ వైద్య కళాశాల చైర్ పర్సన్ కె లక్ష్మి సునంద, డి పి హెచ్ ఎన్ ఓ జి మంజుల, నర్సింగ్ సూపరింటెండెంట్ లు కె సువార్తమ్మ, డి. రేచల్ హాజరయ్యారు. పాల్గొన్న అతిథులు వివిధ రంగాలలో మహిళలు రాణిస్తున్న తీరును పేర్కొంటూ ఆ స్ఫూర్తితో మహిళా భాగస్వామ్యం మరింత పెంచాలని విశ్వప్రగతిని వేగవంతం చేయడంలో మహిళా భాగస్వామ్యం కీలకమని అన్నారు.కార్యక్రమ నిర్వహణను జిల్లా గౌరవాధ్యక్షులు వై రమణారెడ్డి నేతత్వంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకరరెడ్డి, రాంప్రసాద్ లు పర్యవేక్షించారు. నగర అధ్యక్షులు కిరణ్, సిటీ ఉపాధ్యక్షులు శశి, సుబ్బయ్య, సిటీ సంయుక్త కార్యదర్శి శివకుమార్ , గ్రామీణ యూనిట్ నుండి కార్యదర్శి శ్రీనివాసులు , ఉపాధ్యక్షులు ఉమారాణి, గిరిజ, సంయుక్త కార్యదర్శి సుమతి తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై 'అల్లూరు'ధ్వజం

ప్రజాశక్తి-సీతారామపురం:మండలంలో హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల పనితీరు పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీతారామపురం బిట్-1 ఎంపీటీసీ పీసీ. అల్లూరు రాజు ధ్వజమెత్తారు. గురువారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. సీతారామపురం లో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లలో లబ్ధిదారులు జగనన్న ఇళ్లను నిర్మించుకోవడానికి తగిన నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. గతంలో నామమాత్రంగా బోరువేయగా ప్రస్తుతం వాటి నుండి నీరు అందక ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసుకుంటూ గృహాలను నిర్మించుకోవాల్సి వస్తుందన్నారు. విద్యుత్ స్తంభాలు వేసి కరెంటు తీగలు ఏర్పాటు చేశారే గానీ విద్యుత్ సరఫరా లేకపోవడం వలన జనరేటర్ల ద్వారా నీళ్లు, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించుకుంటున్నారన్నారు. దీనిపై ప్రజలు అనేకసార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోకపోగా సర్పంచ్ చూసుకుంటారని సలహాలు ఇవ్వడంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. కాబట్టి వీలైనంత త్వరగా బోరుకు మరమ్మతుల చేయించి జగనన్న ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు పుష్కలంగా నీరు, విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా జగనన్న ఇల్లు నిర్మించుకునే పేదలపై హౌసింగ్ సిబ్బంది బిల్లులు పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి మనసుతో ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేసేలా ఇంటి స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణం కోసం చేయూతనందిస్తే అధికారులు వాటిని అలుసుగా తీసుకొని లబ్ధిదారులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇల్లు కట్టుకునే పేదలు వారు పడుతున్న ఇబ్బందులను జిల్లాస్థాయి అధికారులకు మొరపెట్టుకోవడంతో ఉన్నతాధికారులు మొట్టికాయలు వేయడంతో మండలంలో హౌసింగ్ సిబ్బంది పనులు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో వచ్చేలా నిష్పక్షంగా పనులు చేయాలని హౌసింగ్ సిబ్బందికి సూచించారు.

వడ్డెరలకు ప్రాధాన్యతపై హర్షం

ప్రజాశక్తి-కావలి:బీసీ డిక్లరేషన్ లో వడ్డెరలకు ప్రాధాన్యత కల్పించిన నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎపి సమైఖ్య వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు శీనయ్య తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేయడం, అది కూడా రూ.4 వేలు అందిస్తానని తెలపడం బీసీల పట్ల చంద్రబాబు కి ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు. వడ్డెరలను ఎస్టీజాబితాలో చేర్పుకు హామీ ఇచ్చారన్నారు. క్వారీ లలో పనిచేసే కార్మికులు మృతి చెందితే రూ.10 లక్షలు అందిస్తారన్నారు.కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, రాపూరు అనిల్ కుమార్, పల్లపు శివ, మంచాల విజయ్, పల్లపు నారాయణ, పల్లపు కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

అవినీతి గురించి మాట్లాడే హక్కు లేదు..

ప్రజాశక్తి-బిట్రగుంట: అవినీతి గురించి మాట్లాడే హక్కు వైసిపి నేతలకు లేదని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు అన్నారు. గురువారం బోగోలు మండలం, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపి జిల్లా కార్యదర్శి ఎల్ ,సుధీర్, పైడి హర్షా మాట్లాడుతూ అవినీతి గురించి మాట్లాడే హక్కు మీ వైసిపి నాయకులకు లేదన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంట్రా రఘురాం నాయుడు, ధన్యాసి శ్రీధర్, వార్డు సభ్యులు చిలకా జయరాం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కావలి:జనసేన - టీడీపి ఆత్మీయ సమావేశం శుక్రవారం సాయంత్రం 3 గంటలకు టిడిపి కార్యాలయంలో నిర్వహించుకోబోతున్నామని నాయకులు తెలిపారు. ఈసం దర్భంగా, అభ్యర్థి కావ్య కష్ణారెడ్డి గురువారం జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్‌తో కలిసి నియోజకవర్గ జనసేన నాయకులతో చర్చించారు.

బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-జలదంకి:తెలుగుదేశం, జనసేన పార్టీల యువనాయకులు గురువారం కేరింతలు చేస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. యువ నాయకుడు పిచ్చ పాటి పవన్ కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ బైక్ ర్యాలీ కావలి ఉదయగిరి రోడ్డు మార్గంలో స్థానిక నిమ్మలపల్లి రామ్ చైతన్య రైస్ మిల్ సెంటర్ నుండి ప్రారంభమైంది. ఈ బైక్ ర్యాలీను ప్రారంభించిన పిచ్చపాటి పవన్ కళ్యాణ్ రెడ్డి మాట్లాడారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మృతురాలికి నివాళులు

ప్రజాశక్తి-జలదంకి:కావలి ఏఎంసి మాజీ ఛైర్మన్ టిడిపి నాయకులు పచ్చ పెంచల నాయుడు మాతృమూర్తి పచ్చ కౌసల్యమ్మ ఇటీవల పరమపదించారు. కౌసల్యమ్మ ఉత్తర క్రియలు గురువారం మండలంలోని కమ్మవారి పాలెంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉదయగిరి టిడిపి నాయకులు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పచ్చ కౌసల్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కరపత్రాలు పంచుతున్న దృశ్యం

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలంలోని గణేష్ పురం గ్రామంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీలపై ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ టిడిపిని ఆశీర్వదించాలనన్నారు. కార్యక్ర మంలో పేరం.సుధాకర్ రెడ్డి, పేరం.అశోక్, సీతారామయ్య, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, చిన్న మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, వీరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలంలోని జడదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ దేవి యువకుల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు రాసేందుకు సంబంధించిన కిట్లను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి కొండలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయడం కోసం ఎప్పుడు ముందు ఉంటానని విద్యార్థులకు పాఠశాలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కూడా తాను చేయటానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కన్వీనర్ పార్టీ నాయబ్ రసూల్, నరేంద్ర, కిషోర్, గుర్రం నితీష్, మధు, దినేష్, ఖాజా మస్తాన్, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా తెలుగు యువత సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కతజ్ఞతలు తెలిపారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి:పట్టణంలోని ఎంపిడిఒ ఆఫీస్ ఆవరణలో గురువారం ఎంఎస్‌పి పట్టణ అధ్యక్షులు చేవూరు వరప్రసాద్ ఆధ్వర్యంలో వికలాంగుల మహా గర్జన మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో చేవూరు కిరణ్ కుమార్ మాట్లాడుతూ మందకష్ణ మాదిగ వికలాంగుల కోసం పెన్షన్లు పెంచమని మహా ఉద్యమాన్ని చేసి వారికి రూ.3000 పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని తన ఉద్యమ పోరాటపటిమతో వికలాంగులందరికీ సాధించి పెట్టిన విషయం ఈ సమాజానికి తెలిసిందే. నెలకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 95,000 మంది తొలగించిన వికలాంగుల పెన్షన్లను మళ్లీ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈనెల 9న అమరావతిలో వికలాంగుల మహా గర్జన సభను ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో వికలాంగ నాయకుడు అక్కిలగుంట చిట్టిబాబు. గౌడ్ పేరు రాజేష్. నాగమణి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంగం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సంగం:సంగంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.బైక్ ర్యాలీలో స్వయంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం లో పూజలు నిర్వహించి..అభివద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగం అభివద్ధికి కషి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో సంగంనీ టూరిజంగా అభివద్ధి చేస్తామని ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.మేనిఫెస్టో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.ప్రతిపక్ష నాయకుల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దనీ తెలిపారు. వచ్చే ఎన్నికలలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, ఎంపిపి పద్మావతమ్మ, వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, శివకుమార్ రెడ్డి, చంద్రా రెడ్డి, లు పాల్గొన్నారు.

మలేషియాకు ఆర్ఎస్ఆర్ విద్యార్థులు పయనం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మలేషియాలో గల ప్రముఖ విశ్వవిద్యాలయమైన కెలంటన్ యూనివర్సిటీ ఆర్ఎస్ఆర్ విద్యార్థిని ,విద్యార్థుల బృందం ఇంటర్న్‌షిప్ చేయడానికి శుక్రవారం బయలుదేరుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యార్థులు నెలరోజుల పాటు మలేషియాలోని కేలంటన్ విశ్వవిద్యాల యంలో కత్రిమ మేధా, మిషన్ లెర్నింగ్‌లో ఇంటర్న్ షిప్ చేసి ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించెదరని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా విద్య పరిశోధనలో పరస్పర సహకారం అధ్యాపకుల సేవలు పరిశోధనా వసతులు రూపంలో పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్ఒ రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, ప్లేస్‌మెంట్ అధికారి మహేష్ రెడ్డి, యూనివర్సిటీ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.డి. ముజాహిద్దీన్ పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు మునిపాలిటీ 12వ వార్డుకు చెందిన పలువురు టీడీపీ నేతలు గురువారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 12వ వార్డు టీడీపీ మహిళా అధ్యక్షురాలు పేమల వెంకటసుబ్బమ్మ ఆధ్వ ర్యంలో వార్డుకు చెందిన యువకులు, మహిళా నాయకులు పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడి మాట్లాడుతూ వైఎస్సా ర్సీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం కల్పిస్తామన్నారు.

'పసుపులేటి' గూటికి పలువురు

ప్రజాశక్తి-కావలి:కావలి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కావలి నియోజకవర్గంలో పోటీ చేసేందుకు స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ 'సై' అంటున్నారు. ఇప్పటికే తన ప్రచార రథలు గ్రామ గ్రామాన విస్తతంగా తిరుగుతున్నాయి. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కళాకారులు ప్రచార జాత మోగిస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా సుధాకర్ బరిలో దిగుతు ండడంతో కావలి పట్టణంలోని పీఎస్ఆర్ కార్యాలయం సందడిగా మారింది.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి:పట్టణంలోని 10 ,11 వార్డులకు సంబంధించి గురువారం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డిని కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. దీని నిమిత్తం దళిత వాడలైన 10, 11 వార్డులలో కృష్ణా రెడ్డికి ఓటును అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. పై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

9న బహిరంగ సభ

ప్రజాశక్తి-కావలి:కావలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డిని ఎంపిక చేసిన సందర్భంగా మార్చి 9వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు టీడీపీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని మహమ్మదాపురం, పాపన్నగారి పల్లి, గొల్లపల్లి గ్రామాలలో విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి సిఎం జగన్మోహన్ రెడ్డి ఆదుకుంటున్నారన్నారు. అర్హులైన పేదవారికి ఎటువంటి పక్షపాతం చూపకుండా పార్టీలకు అతీతంగా ప్రతి సంక్షేమం అందిస్తున్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

విమానాశ్రయం ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రంలో ఇతర అభివృద్ధి చెందిన నగరాలతో పోటీపడే విధంగా నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ నెల్లూరు పార్లమెంటు సమన్వయ కర్త, రాజ్యసభ సభ్యులు వేణుంభాకం విజయ సాయిరెడ్డి అన్నారు.కోవూరులో రుక్మిణ కల్యాణ మండపంలో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో విజయసాయిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థిగా బుధవారం జిల్లాలో ప్రవేశించినప్పుడు ప్రసన్న కుమార్ రెడ్డి కోవూరు నియోజకవర్గంలో ఇచ్చినటువంటి స్వాగతం నేను ఎప్పటికి మరచిపోనని చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు కృషిచేస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డి ఏఏబి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని జడదేవి, ఎర్రం రెడ్డిపల్లి గ్రామాలకు టిడిపి,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ స్థానిక సీనియర్ టిడిపి నాయకులతో కలసి రాబోయే ఎన్నికల గురించి చర్చించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రవీణ్'కు నివాళులు

ప్రజాశక్తి-అల్లూరు

మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అల్లూరు అరుంధతీయ వాడలోని జంపాల నాగయ్య కుమారుడు ప్రవీణ్ నెల్లూరు నుంచి వస్తూ ఉండగా నెల్లూరు రైల్వే స్టేషన్ వద్ద యాక్సిడెంట్ జరిగి మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని విష్ణువర్ధన్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 427/2023

O.S.No. 252/2017

గోగినేని మంజుల - పిటిషనర్ / వాది

వర్సెస్

1. రావుల పద్మావతి,
వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
టు,
R2. **రావుల @ మద్దినేని స్రవంతి,**
W/o **మద్దినేని సురేష్,** D/o లేట్ **రావుల రోశయ్య,**
R/o 257, రాక్విల్లి MD, USA, R/By ఆమె జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ **మద్దినేని పాపారావు,** S/o **అక్కయ్య,** పలుకూరు గ్రామం, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు పిటిషనరు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటిషన్‌ను **తేది: 12-03-2024** కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 12-03-2024

ఇట్లు
సిహెచ్.హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 657/2021

పోతకమూరి కృష్ణమూర్తి - వాది

వర్సెస్

కలవకూరి మాధవ - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
టు,
కలవకూరి మాధవ, S/o **మాలకొండయ్య,**
అయ్యప్పస్వామి గుడి వెనుక, చల్లవారి కొష్టాలు, కనిగిరి రోడ్, కందుకూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాది నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియ జేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను **తేది: 12-03-2024** కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 12-03-2024

ఇట్లు
సిహెచ్.హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

మాట్లాడుతున్న బీద రవిచంద్ర

బిసిలకు అండగా ఉంటాం..

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఎలాంటి ఆదరణ లేక సంక్షేమం, అభివృద్ధి అందక బతుకులు చితికి పోయాయనీ దిక్కెవరని ఎదురు చూస్తున్న సమయం లో చంద్రబాబు బీసీ డిక్లరేషన్ ప్రకటించడం తోఆశలు చిగురించాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాడు – నేడు – రేపు బీసీ ల సంక్షేమం, అభివృద్ధి కి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందనీ బీసీలకు అండగా ఉంటామని ప్రకటించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలన్నారు.బిసిల పేరు ఎత్తే హక్కు వైసీపీ నేతలకు లేదనీ. బిసి లంటే వైసీపీ దృష్టిలో ఓటు బ్యాంక్ మాత్రమేనన్నారు. వైసిపి ప్రభుత్వం బీసీ లను బానిసలు గా, బాధితులుగా మార్చింద న్నారు.చేయంది చేసినట్టు... ఇవ్వంది ఇచ్చినట్టు భ్రమ కల్పించడం లో జగన్ దిట్ట అని జగన్ చెబుతున్న బీసీ సంక్షేమం, అభివద్ధి సాక్షి పత్రిక మొదటి పేజీ ప్రకటనల వద్దే ఆగిపోయిందన్నారు.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ లను ప్రవేశ పెట్టింది ఎన్టీఆర్, చంద్ర బాబే అన్నారు.కార్యక్రమంలో అబ్దుల్ అజిత్, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మసీదుల వద్ద మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు :ఈనెల 11 నుంచి ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించు కునేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి లవన్న అధికారులకు సూచించారు. గురువారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని డిఆర్వో ఛాంబర్ లో రంజాన్ మాసంలో మసీదుల వద్ద చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. డిఆర్ఒ లవన్న మాట్లాడుతూ రంజాన్ నెలలో ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలోని అన్ని మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచిం చారు. ప్రధానంగా ప్రార్థన సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, విద్యుత్ లైట్లు అన్ని సక్రమంగా వెలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, పంచాయతీ అధికారి సుస్మిత, డిఎం అండ్ హెచ్వో పెంచలయ్య, విద్యుత్ శాఖ ఈఈ సోమశేఖర్ రెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ, ఎస్ ఈ సంపత్ కుమార్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కుదావన్ పాల్గొన్నారు.

వేమిరెడ్డిని విమర్శించే స్థాయి కాదు..

మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఎనిమిదేళ్లుగా ఉన్నారని నెల్లూరు ప్రజలకు ఒక్క సహాయం కాని, అభివృద్ధి పనులు కానీ చేశారా, నామినేషన్ ముందు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి నామినేషన్ వేయాలని, నెల్లూరు ప్రజలు విజయసాయికి గుండు సున్న చుట్టబోతున్నారని, విపిఆర్ 3 లక్షల ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించ బోతున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కార్యాల యంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నాపై విమర్శలు వస్తే పెద్దగా పట్టించుకోనని ప్రజల గురించే ఎప్పుడు ఆలోచిస్తానన్నారు. వేమిరెడ్డి వైసిపిలో ఉన్నప్పుడు ఏ రాజకీయ పార్టీ ఎప్పుడు ఆయన గురించి మాట్లాడలేదనీ వైసీపీ వీడగానే ఎదురుదాడికి దిగుతున్నారన్నారు .విజయసాయిరెడ్డి స్వాగత ర్యాలీ అట్టర్ ఫ్లాప్ గా మారిందన్నారు. నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఉత్పత్తుల దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

ప్లాస్టిక్ విక్రయాల దుకాణాలపై ఆకస్మికంగా దాడులు నిర్వహించామని,పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం నిర్దేశించిన 130 మైక్రోన్ల కన్నా తక్కువ స్థాయి ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. స్థానిక చిన్న బజార్, శిఖరం వారి వీధి, ట్రంక్ రోడ్డు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ ఉత్పత్తుల దుకాణాలపై గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను గుర్తించి 80 కిలోగ్రాములను సీజ్ చేశారు. దుకాణాల యజమానులకు 40 వేల రూపాయల జరిమానా విధించి, మరోసారి నిషేధిత ఉత్పత్తుల విక్రయాలు జరిపితే దుకాణాలను శాశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిషేధిత ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్టవ్యతిరేకమైన చర్యలని ప్రజలంతా అవగాహన పెంచుకుని, బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. నిషేధిత ఉత్పత్తులపై తమకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ దాడుల్లో నగర పాలక సంస్థ శానిటరీ సూపరవైజర్ సురేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్లు షరీఫ్, ఆశీర్వాదం,అశోక్ పాల్గొన్నారు.

' శ్రీ వివేకా' విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి-కందుకూరు :ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ప్రకటించిన ఐదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఎంపిసియస్ విభాగంలో ఎస్కె మైమునిసా 92.8శాతం ,ఎస్‌డి సానిత అంజు 92.3శాతం, ఎస్‌వి నాగజ్యోతి 90.5శాతం మార్కులు సాధించారు.ఎంయస్‌సిఎస్ విభాగం లోఎండి షఫీ మున్ని 93.5శాతం,ఎ నాగలక్ష్మి 91శాతం,పి పద్మావతి 90.6శాతం మార్కులు సాధించారు. మ్యాథమ్యాటిక్స్75 కి 75 మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది స్టాటస్టిక్స్ నందు 75 కి 75 మార్కులు సాధించిన విద్యార్థులు ఇద్దరు.. పిజిక్స్‌లో 75 కి 75 మార్కులు ఒక్కరు సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ మంచి ఫలితాలను సాధిం చిన విద్యా ర్థులను, ఆ ఫలితాలకు తోడ్పడిన లెక్చరర్స్‌ను అభినందిస్తూ రాబోయే విద్యా సంవత్సరంలో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. ముఖ్య అతి థులుగా కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర్ రావు , బి.నరేంద్ర బాబు ,అకడమిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కార్నివాల్

ప్రజాశక్తి-నెల్లూరు :షెల్ ఇండియా మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి స్మైల్ ఫౌండేషన్ నగరంలో ఎన్ఎక్స్‌ప్లోరర్స్ కార్నివాల్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 43 పాఠశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (ఎస్‌టిఈఎం) రంగాలలో ఎంపిక చేసిన 50 మార్పు ప్రాజెక్టులు వినూత్న నమూనాలను ప్రదర్శించారు. రోజువారీ సమస్యలు, స్థిరమైన వ్యవసాయ ప్రక్రియలు , ఉద్గారాలను నియంత్రించడం, ప్రకతి పరిరక్షణ సుస్థిర అభివద్ధి లక్ష్యాలతో (ఎస్‌డిజిలు) అనుసంధానించబడిన అనేక రంగాలకు సంబంధించిన వినూత్న ఆలోచనలతో వర్కింగ్ మోడల్స్ ను తీసుకుని విద్యార్థులు హాజరైయి తమ ప్రతిభను ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, జి . సుధీర్, జిల్లా సైన్స్ అధికారి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని 51 ప్రభుత్వ పాఠశాలలు స్మైల్ ఫౌండేషన్ ద్వారా ఎన్ఎక్స్‌ప్లోరర్స్ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి నెల్లూరు :నారాయణ హాస్పిటల్లో, వైద్య కళాశాలలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, నారాయణ మాతసేవా పథకం 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమాలు హాస్పిటల్లోని మహిళా ఉద్యోగినుల నేతత్వంలో స్థానిక డాక్టర్ బి.సి. రాయ్ లెక్చర్ గ్యాలరీ నందు వేడుకలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దీపావెంకట్, మేనేజింగ్ ట్రస్టీ, స్వర్ణభారత్ ట్రస్ట్, పొంగూరు రమాదేవి, నారాయణ గ్రూప్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం దీపావెంకట్ మాట్లాడుతూ అంతర్జా తీయ మహిళా దినోత్సవం, నారాయణ మాత సేవా పథకం 8వ వార్షికోత్సవం సందర్భంగా వైద్య రంగంలో సేవలందిస్తున్న మహిళలతో కలసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్, స్వర్ణ భారత్ ట్రస్ట్ కు 15 సంవత్సరాలుగా అనుబంధం ఉందని, పరస్పర సహకారంతో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిం చామన్నారు.గర్భిణుల కోసం ప్రారంభించిన నారాయణ మాతృ సేవా పథకంలో ఇప్పటి వరకూ సుమారు ఇరవై వేల మందికి కాన్పులు జరిగాయంటే ఆ పథకం గొప్పతనమేంటో తెలుస్తుందన్నారు. పేద మధ్య తరగతి ప్రజల ఆరోగ్య అవసరాలు తీరుస్తున్న నారాయణ హాస్పిటల్ యాజమాన్యా నికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పొంగూరు రమాదేవి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి లేదా కుటుంబం అభివృద్ధి చెందాలంటే వారి విజయానికి కారణం తల్లిగా, భార్యగా, చెల్లిగా, కూతురుగా ఒక మహిళే ఉంటుందనే విషయాన్ని తాను బలంగా నమ్ముతానని ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మహిళా అర్గనైజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్లు మంజుప్రభ, రాధిక, శారద, మాధవి లత సీనియర్ మహిళా ఉద్యోగినులకు ప్రత్యేక జ్ఞాపికలను బహూకరించారు.

మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి..

తోటపల్లి గూడరు : మండలంలోని నరకూరు సెంటర్ లోని వాణి మహల్‌లో ఈ నెల 9న నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని మండలంలోని అంగన్‌వాడీ, ఆశావర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు మరియు మండలం లోని ప్రతి మహిళ అంతర్జాతీయ మహిళా దినోత్సవం చేయాలని జిల్లా కార్యదర్శి మస్తాన్ బీ పిలుపు నిచ్చారు. గురువారం నరుకూరు గ్రామం లోని పొదుపు మహిళలతో ఆమె సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మస్తాన్ బి మాట్లాడుతూ మహిళా దినోత్సవం విశిష్టతను తెలియజేసి మహిళా దినోత్సవానికి అందరూ రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వ నగర కార్యదర్శి కత్తి పద్మ, నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మారుబోయిన రాజా తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేయను..భయపడను..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ఎప్పుడు తప్పు చేయనని.. ఎన్ని దాడులు చేసిన భయపడనని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తోన్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని...రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబుష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... ఆయన నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో ఆయన శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా డివిజన్ లోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ డివిజన్‌కెళ్లినా...ప్రజలు దోమల సమస్యనే తెలియజేస్తున్నారని...వాటి సమస్యకి పరిష్కారం చూపించాలని కోరుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నెల్లూరు నగరం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కోసం పైపు లైన్స్ వేయడం జరిగిందన్నారు. వాటికి ఇళ్ల నుంచి కలెక్షన్స్ ఇవ్వాలని...తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని...రాగానే ఫస్ట్ ఆ పనిని పూర్తి చేసి... దోమల సమస్యను ప్రజలకి విముక్తి కలిగిస్తామని ఆయన ప్రజలకి హామీ ఇచ్చారు.